## క్లుప్తంగా

### మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి



కుట్టు మిషన్, ధ్రువీకరణ పత్రాలను అందజేస్తున్న రఘురామ్, స్వాతిరెడ్డి

కోహెడ(హుస్నాబాద్): గ్రామీణ మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలని ప్రిన్సిపల్ సెషన్ జడ్జి, లీగల్ సెల్ అథారిటీ చైర్మన్ టి.రఘురామ్ అన్నారు. మూడు నెలలుగా గ్రామ పంచాయతీ ఆవరణలో ఎన్ఎసీ, లీగల్ సెల్ అథారిటీ మహిళలకు కుట్టు మిషన్ శిక్షణ తరగతలు నిర్వహించారు. అనంతరం శిక్షణ పొందిన మహిళలకు కుట్టు మిషన్లు, ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. మహిళలు చట్టాలపై అవగాహన కలిగిఉండాలని సీనియర్ సివిల్ జడ్జి, లీగల్ సెల్ అథారిటీ సెక్రటరీ స్వాతిరెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెరియాల నవ్య, కోహెడ ఫ్యాక్స్ చైర్మన్ దేవేందర్ రావు, లెబర్ అధికారి మహమ్మద్ వికార్‌బాబా, పంచాయతీ పాలకవర్గం పాల్గొన్నారు.

### రేషన్ ఇప్పియ్యండి సారూ..



పాపయ్య

అక్కన్నపేట(హుస్నాబాద్): ఈ ఫొటోలో ఉన్న వ్యక్తి కాశబోయిన పాపయ్య. అక్కన్నపేట మండలం అంతక్కపేట గ్రామం. 84 ఏళ్ల పాపయ్యకు నా అనేవాళ్లు లేరు. కళ్లు కనిపించక, సరిగా నడవలేక ఇంటికే పరిమితమయ్యాడు. అంత్యోదయ కార్డు ఉన్న పాపయ్య కు రేషన్ తీసుకునేందుకు వేలిముద్ర పడడంలేదు. దీంతో ఏడాదిన్నరగా రేషన్ ఇవ్వడంలేద ని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. మానవతా దృక్పథంతో రేషన్ డీలర్ 10 కిలోల బియ్యం అందిస్తున్నట్లు తెలిపాడు. గతంలో వీఆర్ఏల సంతకంతో 35 కిలోల బియ్యం అందించగా, ప్రస్తుతం ఆ నిబంధన ఎత్తివేయడంతో బియ్యం అందక ఇబ్బందులు పడుతున్నాడు. సంబంధిత అధికారులు చొరవ తీసుకొని రేషన్ బియ్యం అందించేలా చూడాలని వేడుకుంటున్నాడు.

### రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే



మాట్లాడుతున్న శ్రీనివాస్‌గౌడ్

కోహెడరూరల్(హుస్నాబాద్): వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని, యూత్ మండల అధ్యక్షుడు దూలం శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఆదివారం బస్వాపూర్ గ్రామంలో యూత్ జూడో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ వన్ బూత్ ఫైవ్ యూత్ అనే నినాదంతో ప్రతి ఒక్క బూత్‌లో ఐదుగురికి తగ్గకుండా చేర్చాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా రాజీవ్‌గాంధీ యూత్ ఆన్‌లైన్ క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నామని, 13 నుంచి 30 సంవత్సరాలు కల్గిన యువతి, యువకులు పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో తాటిపాముల ప్రవీణ్, పొన్నాల ఎల్లం, రవిశంకర్, తదితరులు పాల్గొన్నారు.

### జాగృతి ఫ్రెండ్స్ అసోసియేషన్ ఎన్నికలు ఏకగ్రీవం



బుచ్చిరెడ్డికి ఎన్నికల ధ్రువ పత్రం అందిస్తున్న రవీంద్రచారి

కొండపాక(గజ్వేల్): మండలంలోని దుద్దెడలో జాగృతి ఫ్రెండ్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఆదివారం ఏకగ్రీవం అయ్యింది. అధ్యక్షుడు కాసాని బుచ్చిరెడ్డి, ఉపాధ్యక్షుడు పబ్బోజు ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి తుమ్మనపల్లి నాగరాజు, కోశాధికారి తుమ్మనపల్లి హరీశ్, సహాయ కార్యదర్శి బుస్స శ్రీనివాస్, సలహాదారులు వడ్లకొండ శ్రీనివాస్, పెద్ది శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు నర్ర ధనుంజయ్‌రెడ్డి, చిలగాని శ్రీనివాసులు ఎన్నికయ్యారు. ఎన్నికల నిర్వాహకుడిగా వ్యవస్థాపక అధ్యక్షుడు రవింద్రచారి వ్యవహరించారు. ఈ సందర్భంగా కాసాని బుచ్చిరెడ్డి మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. రమేశ్, నరహరి, శ్రీనివాస్, బాల్‌రాజ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

### బీఆర్ఎస్ యువజన విభాగం ఏర్పాటు



నూతన కమిటీకి నియామక పత్రం అందజేస్తున్న దృశ్యం

దుబ్బాకరూరల్: మండలంలోని శిలాజినగర్, హబ్షీపూర్‌లో బీఆర్ఎస్ యూత్ విభాగం, సోషల్ మీడియా కమిటీలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు బాణాల శ్రీనివాస్ మాట్లాడుతూ పార్టీ బలోపేతం కోసం కష్టపడి పని చేయాలన్నారు. సర్పంచ్ అస్క శ్రీనివాస్, వైస్ ఎంపీపీ అస్క రవి, జిల్లా ఉపాధ్యక్షుడు ఎల్లారెడ్డి, కృష్ణ, అబ్బుల రాజలింగంగౌడ్ పాల్గొన్నారు.

# ఆగుతూ.. సాగుతూ

- ఏడు చోట్ల ఒక్కరే కాంట్రాక్టర్
- పూర్తి కాని పనులు
- పట్టించుకోని అధికారులు



దుద్దెడలోని ప్రాథమిక పాఠశాలలో అసంపూర్తిగా నిలిచిపోయిన డైనింగ్ హాల్



మర్పడ్గ హైస్కూల్లో ఖాళీ స్థలం

కొండపాక(గజ్వేల్): అధికారుల అలసత్వం, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వెరశి మన ఊరు–మనబడి పనులు నల్లేరుపై నడకలా మారింది. ప్రభుత్వ పాఠశాలలు పూర్తి స్థాయిలో బలోపేతం అయ్యేలా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన ఊరు–మన బడి పథకం ఆశించిన స్థాయిలో ఫలితాలిచ్చేలా కనిపించడం లేదు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతీ యేడు విద్యార్థుల సంఖ్య తగ్గుతుండటంతో 2022మే నెలలో 12 రకాల వసతులు కల్పించేలా ప్రభుత్వం మన ఊరు మన–మన బడి పథకాన్ని ప్రారంభించింది. ఈ నేపథ్యంలో ఉమ్మడి కొండపాక మండలంలో మొదటి దఫలో 20 ప్రభుత్వ పాఠశాలలను ఈ పథకంలో చేర్చింది. ఇందులో 11 ప్రాథమిక పాఠశాలలు, 9 ఉన్నత పాఠశాలకు అవకాశం దక్కింది. ఇందుకు గాను రూ.7.27 కోట్ల నిధులను కేటాయించింది. ఇందులో రూ.1.48 కోట్లు ఎన్ఆర్ఈజీఎస్ (కేంద్రం)కోటాలో, మిగతా రూ. 5.79 కోట్లు రాష్ట్ర ప్రభుత్వ కోటాలో నిధులు విడుదల చేసింది. రూ.30 లక్షల లోపు పనులను నాన్‌టెండర్‌గా, రూ.30లక్షలు పైబడిన పనులు టెండర్ ప్రక్రియగా పనులు చేసుకునేలా మార్గ దర్శకాలు విడుదల చేసింది. ఈ పనులు 6 నెలల కాల వ్యవధిలో పూర్తి చేయాలన్న కాలపరిమితిని ప్రభుత్వం విధించింది. దీంతో కాంట్రాక్ట్, నాన్ కాంట్రాక్ట్ ద్వారా దక్కించుకున్నప్పుడు చూపిన ఉత్సాహం పనులు చేయడంలో చూపడం లేదు. ఏడాది పూర్తి కావస్తున్నా పనులు మాత్రం ఆగాయని స్థానికులు వాపోతున్నారు.

**కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం..**

20 పాఠశాలలకు గాను 9 టెండర్ ప్రక్రియగా, 11నాన్ టెండర్ ప్రక్రియ కోటాలో పనులు చేసుకునే అవకాశం కల్పించింది. నాన్ టెండర్ కోటాలోని 7 పాఠశాలలు బొబ్బాయిపల్లి, దుద్దెడ, తిప్పారం, లకుడారం, వెలికట్ట, మంగోల్, కుకునూరుపల్లి ప్రాథమిక పాఠశాలల్లో పనులు పూర్తి అవ్వగా మిగిలిన 4 పాఠశాలలకు గాను తిమ్మారెడ్డిపల్లి, సిర్సనగండ్ల, మర్పడ్గ, ప్రాథమిక పాఠశాలలు, తిమ్మారెడ్డిపల్లి హైస్కూళ్లలో పనులు వివిధ దశలో సాగుతున్నాయి. మన ఊరు మన బడి పథకం పనులను 7 చోట్ల ఒకే కాంట్రాక్టర్ దక్కించుకోగా ఏ ఒక్క చోట పూర్తి కాకపోవడంతో పనులు మాత్రం ఆగుతూ సాగుతున్నాయి. కొన్ని చోట్ల ప్రారంభానికే నోచుకోలేదు. పాఠశాలలు ప్రారంభం అయ్యేనాటికి పనులు పూర్తి అయ్యేలా చూడాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. ఈ విషయమై ఈడబ్ల్యుయుఐడీసీ మండల ఏఈ రాజును వివరణ కోరగా కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం మూలంగా పనులు పూర్తికాలేదన్న మాట వాస్తవమన్నారు. 7 చోట్ల పనులను దక్కించుకున్న కాంట్రాక్టర్ ఒక్క చోట కూడా పూర్తి చెయ్యలేదు. ఈ విషయాన్ని పై అధికారుల దృష్టికి తీసుకెళ్లామన్నారు.

**పథకంలో అంశాలు..**

నిరంతర నీటి సరఫరాతో మరుగుదొడ్ల నిర్వహణ, విద్యుదీకరణ, త్రాగునీరు, ఫర్నీచర్, పెయింటింగ్, రాత బోర్డులు, ప్రహరీ నిర్మాణాలు, వంట గదుల నిర్మాణాలు, శిథిలావస్థలో ఉన్న భవనాల కూల్చివేతలు నూతన గదుల నిర్మాణాలు మధ్యాహ్న భోజన శా ల, డిజిటల్ సౌకర్యాలు తదితర మౌలిక వసతులు కల్పించేలా పథకాన్ని ఏర్పాటు చేసింది.



ఆలయ ఆవరణలో కిక్కిరిసిన భక్తులు

## ఎల్లమ్మ జాతరకు పోటెత్తిన భక్తులు



మొక్కులు సమర్పించుకుంటున్న భక్తులు

హుస్నాబాద్: హుస్నాబాద్ పట్టణంలో కొనసాగుతున్న ఎల్లమ్మ జాతరకు ఆదివారం భక్తులు తండోపతండాలుగా తరలివచ్చారు. అమ్మవారి దర్శనం కోసం 2 గంటల పాటు క్యూలైన్లో వేచిఉన్నారు. ఈ నెల 5న ప్రారంభమైన ఎల్లమ్మ జాతర నెల రోజుల పాటు ఉత్సవాలు వైభవంగా జరుగుతునున్నాయి. కోరిన కోర్కెలు తీర్చే అమ్మవారికి భక్తులు కానుకలు, మొక్కులు సమర్పించుకున్నారు. ఒడి బియ్యం, చీరలు, కుడుకలు సమర్పించి అమ్మవారిని దర్శించుకున్నారు. బైండ్ల పూజారుల ఎల్లమ్మ కథలు, బోనాల సమర్పణతో భక్తులు పోటెత్తారు. చుట్టు పక్కల గ్రామాలు, మండలాల నుంచి కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు వచ్చి అమ్మవారికి తీరొక్క మొక్కులు సమర్పించుకున్నారు. జాతర ప్రారంభం నుంచి నేటి వరకు దాదాపు లక్ష మంది అమ్మవారిని దర్శించుకున్నారని పూజారి పరమేశ్వర్ పేర్కొన్నారు.

## వంటావార్పుతో వీఓఏల నిరసన



వంటావార్పుతో నిరసన చేస్తున్న వీఓఏలు

గజ్వేల్: సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఐకేపీ వీవోఏలు సమ్మె చేస్తున్నా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం బాధాకరమని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎల్లయ్య మండిపడ్డారు. గజ్వేల్‌లో సమ్మెలో పాల్గొన్న వీవోఏలు ప్రభుత్వ తీరుకు నిరసనగా ఆదివారం వంటావార్పు చేపట్టి సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటచారి, నిఖిత, రుక్మిణి, బిక్షపతి, సౌకత్ పాల్గొన్నారు.

## ప్రజల కష్టసుఖాల్లో అండగా ఉంటా

**ఎమ్మెల్యే రఘునందన్‌రావు**



ఎల్లారెడ్డి కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే రఘునందన్‌రావు

దుబ్బాకటౌన్: ప్రజల కష్ట సుఖాల్లో అండగా ఉంటానని ప్రజల కోసం ప్రాణత్యాగానికైన వెనుకాడనని ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్‌రావు అన్నారు. ఆదివారం దుబ్బాక నియోజకవర్గంలోని దుబ్బాక, దౌల్తాబాద్, అక్బర్‌పేట భూంపల్లి మండలాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసేందుకు అహర్నిషలు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు అంబటి బాలేష్‌గౌడ్, మచ్చ శ్రీనివాస్, పుట్ట వంశీ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలి



మాట్లాడుతున్న గడ్డం నాగరాజు

బెజ్జంకి(సిద్దిపేట): రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని బీజేపీ శ్రేణులకు నియోజకవర్గ ఇంచార్జి గడ్డం నాగరాజు పిలుపునిచ్చారు. బెజ్జంకిలో ఆదివారం కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చని బీఆర్ఎస్ ప్రభుత్వ వైఖరిని గ్రామ గ్రామాన ప్రజలకు వివరించాలని సూచించారు. కిసాన్ మోర్చ రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్‌రెడ్డి, అజయ్‌వర్మ, కొలిపాక రాజు, మండల పార్టీ అధ్యక్షుడు దోనె అశోక్, దంతరవేని శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతున్న యువకుడికి ఆర్థికసాయం



ఆర్థికసాయం అందజేస్తున్న మిత్రబృందం సభ్యులు

గజ్వేల్‌రూరల్: రోడ్డు ప్రమాదంలో గాయపడి ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గజ్వేల్ పట్టణంలోని విద్యార్థి బొగ్గుల నవీన్ హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో వైద్యం చేయిస్తున్నారు. విషయం తెలుసుకున్న ఆపన్నహస్త మిత్ర బృందం ఆదివారం పట్టణంలోని తమ కార్యాలయం వద్ద క్షతగాత్రుడు నవీన్ కుటుంబ సభ్యులకు రూ.20వేలు ఆర్థికసాయం అందజేశారు. ఆపన్నహస్త మిత్రబృందం అధ్యక్షుడు పాశికంటి బాల్‌చంద్రం, ప్రధాన కార్యదర్శి కటుకం శ్రీనివాస్, కోశాధికారి కొల్లూరి శ్యామ్‌ప్రసాద్, సహాయ కార్యదర్శి కొలిచెల్మె స్వామి, రాణి, రాజు, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాలి



మాట్లాడుతున్న ఎల్లు రాంరెడ్డి

గజ్వేల్‌రూరల్: కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని బీజేపీ రాష్ట్ర నాయకులు, మండల ఇన్‌చార్జి ఎల్లు రాంరెడ్డి పేర్కొన్నారు. గజ్వేల్ మండల బీజేపీ అధ్యక్షుడు పంజాల అశోక్‌గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం సింగాటం గ్రామంలో కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రధాని నరేంద్రమోడీ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లి రానున్న ఎన్నికల్లో గజ్వేల్ గడ్డపై కాషాయ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్ వెంకటరమణ, జిల్లా ఉపాధ్యక్షుడు నలగామ శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు గురువారెడ్డి, అసెంబ్లీ కోకన్వీనర్‌లు మహేశ్, సురేష్, మండల ప్రధాన కార్యదర్శి రాజు, మహిళా మోర్చ అధ్యక్షురాలు స్వాతి, మనోహర్‌యాదవ్, స్వామి, మన్నె శేఖర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## తవ్వారు.. వదిలేశారు



ప్రమాదకరంగా మురుగు కాలువ

**అసంపూర్తిగా డ్రైనేజీ పనులు**

దుబ్బాక: దుబ్బాక నుంచి కొత్తపల్లి వెళ్లే బై పాస్ రోడ్డు పక్కనున్న మురుగు కాలువపై స్లాబును తవ్వేశారు. కొత్త స్లాబు నిర్మించడంలో అధికారులు మీనవేశాలు వేస్తున్నారని జనం మండిపడుతున్నారు. ప్రమాదాలకు గురి కాకుండా జాగ్రత్తలు చెప్పాల్సిన అధికారులే నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండటంతో స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదాలకు కేంద్రబింధువుగా ఈ రోడ్డు మారుతోందని అసహనం వ్యక్తం చేస్తున్నారు. రోజులు గడుస్తున్నా స్లాబు నిర్మించక పోవడంతో తరచుగా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని మండిపడుతున్నారు. అధికారులు వెంటనే స్పందించి మురుగు కాలువపై స్లాబు నిర్మించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



హుస్నాబాద్: ఆత్మీయ సమ్మేళనంలో



సిద్దిపేటజోన్: పూర్వ విద్యార్థులు

హుస్నాబాద్: మన బడి వజ్రోత్సవాల స్పూర్తితో ఆదివారం పట్టణంలోని రాజరాజేశ్వర ఫంక్షన్ హాల్‌లో ప్రభుత్వ ఉన్నత పాఠశాల బాలురు, బాలికలు 1994–95 పదోతరగతి విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. పాఠశాలలో చదివిన రోజులను గుర్తు చేసుకుంటూ ఆత్మీయంగా పలుకరించుకున్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వల్లపు రాజు, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చొప్పరి శ్రీనివాస్, గూడాటిపల్లి సర్పంచ్ బద్దం రాజిరెడ్డి, పూర్వ విద్యార్థులు బుర్ర రాజేందర్, ప్రశాంత్, సంపత్, యూసఫ్ రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

**నంగునూరులో..**

నంగునూరు(సిద్దిపేట): నంగునూరు ఉన్నత పాఠశాలలో 2000–01 పదోతరగతి బ్యాచ్ ఒకే చోట కలుసుకోవడంతో స్కూల్ ప్రాంగణం ఆనందంతో వెల్లివిరిసింది. పాఠశాలలో చేసిన అల్లరి, చిలిపి పనులు గుర్తు తెచ్చుకుంటూ సంతోషంగా గడిపారు. ప్రధానోపాధ్యాయుడు రామచంద్రారెడ్డి, నరసింహాస్వామి, రామచంద్రారెడ్డి, నరసింహారెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డిలను విద్యార్థులు శాలువా కప్పి సత్కరించారు.

**చిన్నకోడూరులో..**

చిన్నకోడూరు(సిద్దిపేట): అనంతసాగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2007–08 పదోతరగతి బ్యాచ్ విద్యార్థులు పాఠశాలలో కలుసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. గురువులు తిరుపతి, ఎల్లయ్య, రాజశేఖర్ రెడ్డి, పల్లెర్ల తిరుపతి, మహేందర్ రెడ్డి, దామోదర్‌తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

**సిద్దిపేటజోన్‌లో..**

సిద్దిపేటజోన్: 1988–89 పదోతరగతి బ్యాచ్ అపూర్వ సమ్మేళనాన్ని స్థానిక తాడూరి బాలాగౌడ్ గార్డెన్‌లో నిర్వహించారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు.



నంగునూరు: గురువులతో విద్యార్థులు



చిన్నకోడూరు: పూర్వ విద్యార్థులు

## సంక్షిప్త వార్తలు

**◆ ఆర్థిక సాయం**

కొమురవెల్లి(సిద్దిపేట): గురువన్నపేట గ్రామానికి చెందిన మకిలి రేణుక ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు నాగపూరి కిరణ్‌కుమార్ గౌడ్ బాధిత కుటుంబానికి ఆదివారం రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. బచ్చల సాయిమల్లు, ఉప సర్పంచ్ నర్సయ్య, బచ్చల పరుశరాములు, మకిలి కనుకయ్య, మాజీ సర్పంచ్ టి.రాజనర్సు, తదితరులు పాల్గొన్నారు.

మద్దూరు(హుస్నాబాద్): దూళ్మిట్ట మండల పరిధిలోని కొండాపూర్ గ్రామానికి చెందిన నాగనబోయిన ప్రొలాజ్ యాదవ్ మృతిచెందిన విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగపూరి కిరణ్‌కుమార్ పరామర్శించి, రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు.

**◆ బియ్యం అందజేత**

మిరుదొడ్డి(దుబ్బాక): మిరుదొడ్డిలో ఇటీవల మృతి చెందిన మొగుళ్ల కేసోళ్ల కుమార్ కుటుంబాన్ని కాంగ్రెస్ సీనియర్ నాయకులు పరామర్శించారు. దుబ్బాక కాంగ్రెస్ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి సహకారంతో మద్దెల రాజేశ్ 50కిలోల బియ్యం అందజేశారు. మాజీ ఏఎంసీ చైర్మన్ నేరండ్ల భూమాగౌడ్, చెన్నై భూపాల్‌గౌడ్, మద్దెల సుదర్శన్, మద్దెల మహేష్ తదితరులు ఉన్నారు.

**◆ ఘనంగా ఎన్టీఆర్ జయంతి**

గజ్వేల్‌రూరల్: మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్(నందమూరి తారక రామారావు) శత జయంతి వేడుకలను ఆదివారం గజ్వేల్‌లో నిర్వహించారు. పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఇందిరాపార్కు చౌరస్తా వద్ద అన్నదానం చేపట్టారు. దేవాలయ కమిటీ డైరెక్టర్ ఆర్‌కే శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ తుమ్మ నర్సింలు, వెంకటేశ్వర్లు, రాము, ఓంకార్, పాల్గొన్నారు.

**◆ దేవాలయ నిర్మాణానికి విరాళం**

కొండపాక(గజ్వేల్): కుకునూరుపల్లి మండలంలోని లకుడారంలో ఎస్సీ కాలనీలో నిర్మిస్తున్న పోశమ్మ తల్లి దేవాలయ నిర్మాణానికి బీఆర్ఎస్ నాయకులు మేర్గోజి కరుణాకర్ ఆదివారం రూ. 21వేలు విరాళంగా అందజేశారు. కానుగుల చంద్రం, దేవి సాయిలు, దేవి భూపాల్, మహిపాల్, పాల్గొన్నారు.

**◆ అక్షరదేవతకు కుంకుమార్చన**

వర్గల్(గజ్వేల్): అక్షరదేవత కొలువుదీరిన వర్గల్ క్షేత్రం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. భాగ్యనగరం, ఉమ్మడి మెదక్ జిల్లా నుంచి క్షేత్రానికి భక్తులు తరలివచ్చారు.

## నూతన కమిటీ నియామకం



నూతన కమిటీని ప్రకటిస్తున్న బీఆర్ఎస్‌వీ నాయకులు

నంగునూరు(సిద్దిపేట): ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత విద్యార్థి విభాగంపై ఉందని బీఆర్ఎస్‌వీ సిద్దిపేట నియోజక వర్గ సమన్వయ కర్త రామ్మోహన్ అన్నారు. ఆదివారం వెంకటాపూర్, నర్మేట, మైసంపల్లి గ్రామాల్లో మండలశాఖ అధ్యక్షుడు గోవిందారం రవి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించి గ్రామ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిశీలకుడు భిక్షపతినాయక్, కుమార్, బాబు, పర్శరాములు, తదితరులు పాల్గొన్నారు.

**వార్డుకమిటీలు..**



నూతన కమిటీ ప్రతినిధులతో మాజీ చైర్మన్ రాజనర్స్

సిద్దిపేటజోన్: తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సిద్దిపేట దశదిశ మారిందని, రోల్ మోడల్‌గా నిలిచిందని మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్స్ అన్నారు. ఆదివారం 23, 24, 25 వార్డులో బీఆర్ఎస్వీ ఆత్మీయ సమ్మేళనాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య, వైద్య పరంగా దేశానికి రాష్ట్రం ఆదర్శంగా ఉందన్నారు. అనంతరం నూతన కమిటీ అధ్యక్షులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 23 వార్డు నవీన్, 24 వార్డ్ బాలు, 25 వార్డ్ యశ్వంత్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు అరవింద్, యోగి, బీఆర్ఎస్వీ పట్టణ శాఖ అధ్యక్షుడు మహిపాల్, మిద్దె రవి తదితరులు పాల్గొన్నారు.

## రామసముద్రం కట్టపై ధ్వంసమైన జిమ్

**నెలలు గడుస్తున్నా పట్టించుకోని అధికారులు**

దుబ్బాకటౌన్: ప్రజల ఆరోగ్యం..పిల్లల సరదా కోసం లక్షలు వెచ్చించి దుబ్బాక పట్టణంలోని రామసముద్రం కట్టపై ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్, చిల్డ్రన్స్ ఆట వస్తువులు(గజిబోలు) పాడై నెలలు గడుస్తున్నా పటించుకునే వారే కరువయ్యారు. 4 ఏండ్ల క్రితం రామసముద్రం కట్టపై ప్రజలు, పిల్లలు సరదాగా సేదతీరడానికే కాకుండా సంపూర్ణ ఆరోగ్యం కోసం దివంగత ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి కృషితో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేశారు. దీంతో ప్రతిరోజు వందల సంఖ్యలో పిల్లలు, పెద్దలు ఇక్కడికివచ్చి జిమ్ చేయడంతో పాటు సరదాగా కాలక్షేపం చేసేవారు.



ధ్వంసమైన పిల్లల ఆట వస్తువు